TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ
7095686969
ఎడిటర్ : గుండ రాజు
96763 33440




RNI: TELTEL12349
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 59 | 20- 5 - 2024 సోమవారం | పేజీలు : 6 | వెల.4/-

# మల్టీలెవల్ కార్ పార్కింగ్

## ఈ ఘనత బీఆర్ఎస్‌దే



- నాంపల్లిలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం
- చివరి దశకు చేరుకున్న పనులు
- ఆలస్యమైనా సంతోషంగా ఉంది
- ట్వీట్‌లో కేటీఆర్ వివరాల వెల్లడి



హైదరాబాద్‌లో పార్కింగ్ సమస్యకు పరిష్కారంగా గత ప్రభుత్వం తలపెట్టిన ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ (ఎంఎల్ సీపీ) కాంప్లెక్స్ నిర్మాణం దాదాపు పూర్తికావొచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు కాస్త ఆలస్యంగా పూర్తయ్యిందని, దీని నిర్మాణం ఘనత బీఆర్ఎస్‌దే అన్నారు. ఎట్టకేలకు నాంపల్లిలో మల్టీ లెవల్ పార్కింగ్ అందుబాటులోకి రానుందని చెప్పారు. దీనిపై హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మరింత ముందుకు తీసుకెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఎంఎల్ సీపీలను నిర్మించాలని సూచించారు.

### 80 కోట్ల వ్యయంతో చేపట్టగా..

ఈ ప్రాజెక్టును 201617 ఆర్థిక సంవత్సరంలో పీపీపీ విధానంలో రూ.80 కోట్ల వ్యయంతో మొదలుపెట్టామని కేటీఆర్ తెలిపారు. నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలోని హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో నిర్మాణ పనులు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. బిల్డింగ్ నిర్మాణ ఫొటోలను షేర్ చేస్తూ.. కాస్త ఆలస్యమైనప్పటికీ నిర్మాణం పూర్తికావడం సంతోషం కలిగిస్తోందన్నారు. సిటీలో కీలకమైన జంక్షన్లు, మెట్రో స్టేషన్లు, వాణిజ్య కేంద్రాల్లో మరిన్ని ఎంఎల్ సీపీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాగా, ఈ భవనంలో 10 అంతస్తులు వాహనాల పార్కింగ్ కు మిగతా ఐదు అంతస్తులలో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్ లతో కూడిన థియేటర్ కూడా నిర్మిస్తున్నారు.




# కేబినేట్ భేటీకి గ్రీన్ సిగ్నల్

- అత్యవసర అంశాలపైనే చర్చ
- రుణమాఫీ, ఉమ్మడి రాజధాని అంశాలొద్దు
- షరతులు విధించిన కేంద్ర ఎన్నికల సంఘం



కేబినెట్ భేటీకి కేంద్ర ఎన్నికల సంఘం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. శనివారం హైదరాబాద్‌లో జరగాల్సిన సమావేశం అనుకోకుండా రద్దు అయ్యింది. ఎన్నికల సంఘం ఈ భేటీకి అనుమతి ఇవ్వలేదు. దీంతో రాష్ట్ర మంత్రులు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసి.. అత్యవసర భేటీకి అనుమతివ్వాలని కోరారు. దీంతో ఈసీ స్పందించి, అనుమతి ఇచ్చింది. ఈ కీలక బేటీలో మొత్తం ఆరు అంశాల్లో ఆదాయ వనరుల పెంపు, రుణ మాఫీ, మేడిగడ్డ రిపేర్లు, విద్యా సంవత్సరంలో తీసుకోవలసిన చర్యలు.. వడ్ల కొనుగోళ్లు, రాష్ట్ర పునర్వీభజన అంశాలు, వానాకాలం సీజన్ పంటల ప్రణాళికలపై సహచర మంత్రులతో రేవంత్ సమీక్ష చేయాలని భావించారు. కానీ, వీటిలో కొన్ని అంశాలను మాత్రమే చర్చించాలని ఈసీ కండిషన్స్ పెట్టినట్టు తెలుస్తోంది.

# ఢిల్లీలో అలజడి



- బీజేపీ కేంద్ర కార్యాలయం ముట్టడి
- భారీగా మోహరించిన పోలీసులు
- క్షణ క్షణం ఉద్రిక్తత
- ఇది ఆపరేషన్ జాదూ అన్న కేజ్రీవాల్
- తన అనుచరుడి అరెస్టుపై తీవ్ర నిరసన

దేశ రాజధాని ఢిల్లీ ఉద్రిక్తంగా మారింది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. ఆప్ అధినేత, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్ అరెస్ట్ వ్యవహారం పెను దుమారం రేపింది. అరెస్ట్‌ను నిరసిస్తూ ఆదివారం బీజేపీ కేంద్ర కార్యాలయానికి ముట్టడికి ఆప్పిలుపునిచ్చింది. సీఎం కేజ్రీవాల్, ఆప్ ముఖ్యనేతలు బీజేపీ కార్యాలయానికి తరలి వచ్చారు. ఆప్ నేతల బీజేపీ ఆఫీసు ముట్టడి నేపథ్యంలో పోలీసు బలగాలు భారీగా మోహరించారు.

### ఆపరేషన్ జాదూ!!

ఆప్‌ను నిర్వీర్యం చేయాలని బీజేపీ ప్రణాళిక రచించిందని అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ మూడు ప్రణాళికలతో ఉందని వివరించారు. పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలను స్తంభింపజేస్తారని పేర్కొన్నారు. కోర్టులో ఈడీ తరపు న్యాయవాది చెప్పడంతో ఈ విషయం అర్థం అయ్యిందన్నారు. ఎన్నికల తర్వాత అకౌంట్లను ఫ్రీజ్ చేస్తారని వివరించారు. పార్టీ కార్యాలయాన్ని కూడా సీజ్ చేస్తారని పేర్కొన్నారు. దాంతో తమ పార్టీ వీధుల్లోకి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు ప్రణాళికలను బీజేపీ రచించిందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. బీజేపీ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇస్తారని కేజ్రీవాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్ 4వ తేదీన ప్రజలు ఇచ్చే తీర్పును చూసి ప్రధాని మోదీ ఖంగుతినడం ఖాయం అన్నారు.

### ఢిల్లీలో.. క్షణక్షణం ఉద్రిక్తత

ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ ఇటీవల అరవింద్ కేజ్రీవాల్ ఇంటికి వచ్చారు. లిక్కర్ స్కామ్‌లో అరెస్టై బెయిల్ మీద కేజ్రీవాల్ బయటకు రావడంతో ఆయనను కలిసేందుకు వచ్చారు. ఆ సమయంలో కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్ కుమార్ స్వాతిపై దాడి చేశారని వివరించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు శనివారం బిభవ్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. బిభవ్ అరెస్ట్‌ను నిరసిస్తూ ఈ రోజు బీజేపీ కేంద్ర కార్యాలయం ముట్టడికి ఆప్ పిలుపునిచ్చింది.. బిభవ్ కుమార్‌ను కుట్రపూరితంగా అరెస్ట్ చేయించారంటూ కేజ్రీవాల్ ఆరోపించారు. ఇదంతా బీజేపీ జాదూ గేమ్ ప్లాన్ అని, ఆప్‌ని ఆ పార్టీ పదేపదే వెంటాడుతోందని మండిపడ్డారు. ఏం కుట్రలు చేసినా తమ పార్టీని అణిచి వేయలేరని పునరుద్ఘాటించారు. ఇప్పటికే సంజయ్ సింగ్‌ని జైల్లో పెట్టించిన బీజేపీ ఇప్పుడు బిభవ్ కుమార్‌పై కక్షగట్టిందని ఆయన మండిపడ్డారు.ఇదే సమయంలో కాషాయ పార్టీకి కేజ్రీవాల్ ఛాలెంజ్ చేశారు. తన పార్టీ ముఖ్య నేతలతో కలిసి బీజేపీ ప్రధాన కార్యాలయానికి వస్తానని, ఎంత మందిని అరెస్ట్ చేస్తారో చూస్తానంటూ సవాల్ విసిరారు. జైల్ భరోకి పిలునిచ్చిన ఢిల్లీ సీఎం.. ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకుబీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. ప్రధాన మంత్రి.. మా నేతలను ఒక్కొక్కరిగా అరెస్ట్ చేయిస్తున్నారు.. అలాకాకుండా అందర్నీ ఒకేసారి అరెస్ట్ చేయండని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ స్థితిలో పోలీసులు ఆప్ ఆందోళనను అడ్డుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

# యాదాద్రి భక్తులకు డ్రెస్ కోడ్

తెలంగాణలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులకు ఇకనుంచి డ్రెస్ కోడ్ తప్పనిసరి కానుంది. నరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. వివిధ సేవల్లో పాల్గొనే భక్తులు తప్పనిసరిగా సంప్రదాయ దుస్తులు ధరించే నియమం జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది.




### హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా..

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆలయంలో ఇప్పటికే ఆలయ ఈవోతోపాటు సిబ్బంది కూడా డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నారు. హిందూ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా చర్యలు చేపట్టాలని యాదగిరిగుట్ట దేవస్థానం నిర్ణయించింది. నిత్య కల్యాణం, హోమం, జోడు సేవలు, శ్రీసుదర్శన నారసింహ హోమం, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాలు తదితర ఆర్జిత సేవల్లో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించేలా నియమాన్ని అమలు చేయనుంది.

### తిరుమల తరహాలో..

తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదాద్రిలో కూడా భక్తుల వీఐపీ బ్రేక్ దర్శనానికి డ్రెస్ కోడ్ తప్పనిసరి చేసింది. స్వామి వారి బ్రేక్ దర్శనానికి వచ్చే భక్తులకు తప్పనిసరిగా ఈ నిబంధన వర్తిస్తుందని, అదేవిధంగా సాధారణ ధర్మ దర్శనం క్యూలైన్‌లో వచ్చే భక్తులకు ఈ నియమం నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్ రావు తెలిపారు. ఆలయంలో జూన్ 1 నుంచి డ్రెస్ కోడ్ నియమాన్ని కచ్చితంగా అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

### భక్తి భావం పెంచేందుకు..

కాగా, ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని పెంచేందుకే ఇలాంటి నియమాలు అమలు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు యాదాద్రీశుడి క్షేత్ర మహత్యం తెలిపేలా సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు, బోర్డులోనే క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఫోన్‌లో తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో క్షేత్ర మహత్యం వివరాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈవో భాస్కర్ రావు తెలిపారు. జూన్ 1వ నుంచి అమలయ్యే సంప్రదాయ వస్త్రధారణకు భక్తులందరూ సహకరించాలని ఆయన కోరారు.

TTELTEL12349
# మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక


## విమానం ఇంజిన్‌లో
# మంటలు

- బెంగళూరు నుంచి కొచ్చికి విమానం
- టేకాఫ్ అయిన నిమిషాల్లోనే ఇంజిన్‌లో మంటలు
- ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు అనుమతినిచ్చిన ఏటీసీ

బెంగళూరు నుంచి కొచ్చి వెళ్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటల చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన పైలట్ ఆ విమానాన్ని వెనక్కి మళ్లించి బెంగళూరులో ల్యాండ్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఆ సమయంలో విమానంలో 179 మంది ప్రయాణికులతోపాటు ఆరుగురు సిబ్బంది ఉన్నారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులను అత్యవసరంగా ఖాళీ చేయించారు.

### టేకాఫ్ అయిన కాసేపటికే..

విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే ఇంజిన్‌లో మంటల గుర్తించిన సిబ్బంది వెంటనే ఆ విషయాన్ని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఏటీసీ)కు చేరవేశారు. ఆ వెంటనే పూర్తిస్థాయి అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతి వచ్చింది. విమానం ల్యాండ్ కావడానికి ముందే అగ్నిమాపక సిబ్బందిని రన్‌వేపై మోహరించారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులను సురక్షితంగా కిందికి దింపినట్టు బెంగళూరు విమానాశ్రయ అధికార ప్రతినిధి తెలిపారు. ప్రయాణికుల కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. విమానం ఇంజిన్‌లో మంటలు చెలరేగడానికి గల కారణంపై దర్యాప్తు ప్రారంభించినట్టు వివరించారు.

# 8 నెలల జీతం బోనస్

- ప్రకటించిన సింగపూర్ ఎయిర్‌లైన్స్
- ఉద్యోగులకు భారీ నజరానా
- లాభాలు రావడంతో సంస్థ నిర్ణయం
- అదే బాటలో ఎమిరేట్స్ సంస్థ..
- ఉద్యోగులకు 20 వారాల బోనస్




కళ్లు చెదిరే లాభాలు రావడంతో విమానయాన సంస్థ సింగపూర్ ఎయిర్ లైన్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులకు 8 నెలలకు సమానమైన జీతాన్ని బోనస్‌గా చెల్లిస్తామని ప్రకటించింది. ఈ విషయాన్ని ఓ వార్త వార్తా సంస్థ ద్వారా వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో సుమారు ₹16 వేల కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ నేపథ్యంలో లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు బోనస్‌గా చెల్లించేందుకు ముందుకొచ్చింది.

### కరోనా కష్టాల నుంచి బయటపడి..

కరోనా మహమ్మారి వల్ల మూతపడిన చైనా, హాంకాంగ్, జపాన్, తైవాన్ సరిహద్దులు గతేడాది పూర్తిస్థాయిలో తెరచుకున్నాయి. దీంతో ఈ మార్గాల్లో వ్యాపారం తిరిగి ఊపందుకుందని.. ఏడాదంతా విమాన ప్రయాణాలకు డిమాండ్ ఏర్పడిందని పేర్కొంది. అందుకే ఇంతటి విజయం సాధ్యమైందని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. ఇప్పటికే గతేడాదికిగాను సింగపూర్ ఎయిర్ లైన్స్ ప్రపంచంలోనే అత్యుత్తమ విమానయాన సంస్థగా ఎంపికైంది. ది స్కైట్రాక్స్ వరల్డ్ ఎయిర్‌లైన్ అవార్డును గెలుచుకుంది. గత 23 ఏళ్లలో సింగపూర్ ఎయిర్ లైన్స్ ఈ అవార్డు సాధించడం ఇది ఆరోసారి కావడం విశేషం.

### ఉద్యోగుల నిరంతర శ్రమవల్లే..

ఉద్యోగుల నిరంతర శ్రమ వల్లే ఈ అవార్డు సాధ్యమైందని సింగపూర్ ఎయిర్ లైన్స్ సీఈఓ గో చూన్ ఫాంగ్ అన్నారు. విమానయాన రంగంలో తాము మరింతగా పుంజుకోవడానికి ఈ ప్రోత్సాహం దోహదపడుతుందన్నారు. మరోవైపు ఎమిరేట్స్ గ్రూప్ కూడా తమ సిబ్బందికి 20 వారాల (5 నెలలు) జీతాన్ని బోనస్‌గా ప్రకటించింది. మే జీతంతో ఈ మొత్తాన్ని చెల్లిస్తామని వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో లాభాలు ఆర్జించినట్లు తెలిపింది. ఎమిరేట్స్ గ్రూప్ లోని మొత్తం సిబ్బంది సంఖ్య గతేడాది 10 శాతం పెరిగి 1,12,406కి చేరింది. ఈ సంస్థలో 170 దేశాలకు చెందిన ఉద్యోగులు పనిచేస్తున్నారు. 84 దేశాల్లో సేవలు అందిస్తున్నారు.

# ఆ ఆరోపణలన్నీ అబద్ధం

- కాంట్రాక్టర్లకు ఫండ్స్ రిలీజ్ చేయలేదు
- ఏపీలో డీబీటీ నిధుల జమపై క్లారిటీ
- ఆరు పథకాలకు ₹10,652 కోట్లు విడుదల
- చేయూత పథకానికి ₹ 3,512 కోట్లు బ్యాలెన్సు
- వివరాలు వెల్లడించిన ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- తప్పుడు ఆరోపణలను నమ్మొద్దన్న ఏపీ సర్కారు




**అమరావతి:** ఏపీలోని వివిధ పథకాలకు సంబంధించిన ఫండ్స్‌ని కేవలం లబ్దిదారుల ఖాతాల్లోనే జమ చేశామని, వేరే వారి అకౌంట్స్‌కి మళ్లించలేదని ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఏపీ సీఎం జగన్ విడుదల చేసిన వివిధ పథకాల సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమ చేయటం ఆలస్యం కావటంతో.. అనేక ఆరోపణలు వచ్చాయన్నారు. కొందరు కాంట్రాక్టర్లకు ఈ సొమ్మును బదిలీ చేశారని వచ్చిన ఆరోపణలను ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి తిప్పికొట్టారు. ఈనెల 14 నుంచి 18 వరకూ వివిధ డీబీటీ స్కీమ్స్‌లో ₹14,164 కోట్లకు గాను.. ₹10.652 కోట్లు జమ చేశామని, ₹3,512 కోట్లు బ్యాలెన్స్ ఉందని వివరించారు.

ఇందులో.. వైఎస్ఆర్ ఆసరా పథకంలో ₹6,394 కోట్లు, ఇన్ పుట్ సబ్సిడీకి ₹1294 కోట్లు, చేయూత పథకానికి ₹1,552కోట్లు, ఈబీసీ నేస్తం పథకానికి ₹6,29కోట్లు, జగనన్న విద్యాదీవెన పథకానికి ₹703 కోట్లు, జగనన్న కళ్యాణ కానుక పథకానికి ₹78.53 కోట్లు జమ చేసినట్టు వివరించారు. ఇక.. ఈబీసీ నేస్తం పథకంలో ₹3,512 కోట్లు జమ చేయాలని తెలిపారు. డీబీటీ పథకంలో 78 శాతం, ఇతర పథకాల్లో 99 శాతం నిధులు జమ చేసినట్టు వెల్లడించారు. కొందరు కాంట్రాక్టర్లకు ₹4000 కోట్లు చెల్లించారనే ఆరోపణల్లో నిజం లేదని క్లారిటీ ఇచ్చారు. డీబీటీ పథకాల్లో ₹5,568 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో ₹600 కోట్లు, సమగ్ర శిక్ష పథకంలో ₹338 కోట్లు, ఇలా మొత్తం ₹7,546 కోట్లు విడుదల చేసినట్టు మీడియాకు లేఖ ద్వారా తెలిపారు.

# బీజేపీకి అంత సీన్‌లేదు

## వచ్చేది 'ఇండియా' ప్రభుత్వమే

- బీజేపీకి 200 సీట్లు కూడా దాటవన్న మమత
- బెంగాల్‌లో అప్రతిష్ఠ పాల్జేసేందుకు బీజేపీతో కాంగ్రెస్, సీపీఐ కలిశాయి
- కొందరు సన్యాసులు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారు
- విమర్శలు గుప్పించిన బెంగాల్ సీఎం దీదీ



ఎన్నికల తర్వాత కేంద్రంలో ఏర్పడేది 'ఇండియా' కూటమి ప్రభుత్వమేనని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి 200 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇక.. బెంగాల్ ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసేందుకు బీజేపీతో కాంగ్రెస్, సీపీఐ చేతులు కలిపాయని ఆరోపించారు. కాషాయ శిబిరానికి ప్రయోజనం చేకూర్చే టీఎంసీ యేతర పార్టీలకు ఓటు వేయవద్దని వారు కోరారని అన్నారు. అరాంబాగ్ లోక్‌సభ నియోజకవర్గంలోని గోఘట్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా మమత ఈ వ్యాఖ్యలు చేశారు. కొందరు సన్యాసులు కూడా బీజేపీకి అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఆలయ పర్యవేక్షణ చేసే సాధుసంతలను తాము గౌరవిస్తామని, కానీ వారందరూ అదే పనిచేయడం లేదని విమర్శించారు.

### గౌరవంగా భావించే సన్యాసులు ఇలా చేస్తారా?

రాష్ట్రంలోని ఓ పోలింగ్ బూత్‌లో టీఎంసీ ఏజెంట్ కూర్చోకుండా ఓ నిర్దిష్ట సన్యాసి వర్గానికి చెందిన సాధువు అడ్డుకున్నారని సీఎం మమత ఆరోపించారు. గతంలో తాను ఎంతో గౌరవంగా భావించే అలాంటి సన్యాసి ఒకరు బహరంపూర్‌లో టీఎంసీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు గౌరవం కోల్పోయారని తెలిపారు. అసన్‌సోల్‌లో కొందరు సాధవులు ప్రత్యేకంగా ఓ పార్టీకి ఓటు వేయాలని భక్తులను కోరారని పేర్కొన్నారు. మోదీని 'ఝూటా ప్రధాని'గా అభివర్ణించిన మమత తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం, అబద్ధపు హామీలతో ప్రజలను మోసపుచ్చుతున్నాని మండిపడ్డారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, అదేమైందని ప్రశ్నించారు. ఏడాదికి రెండు కోట్ల చొప్పున ఇప్పటికి 10కోట్ల మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సిందని గుర్తుచేశారు. ఈసారి ఎందుకు అదే హామీ ఇవ్వడం లేదని నిలదీశారు.

## వామ్మో..
# 9,900 కోట్లు
## యూపీ వ్యక్తి అకౌంట్‌లో జమ

- వాడని అకౌంట్లో అకస్మాత్తుగా నగదు
- బదోహీ జిల్లాలో ఘటన
- కిసాన్ క్రెడిట్ అకౌంట్ ఎన్‌పీఏగా మారిన వైనం
- సాఫ్ట్‌వేర్ లోపం కారణంగా భారీ మొత్తం జమ
- దిద్దుబాటు చర్యలు తీసుకున్నా బ్యాంక్

అకస్మాత్తుగా తన అకౌంట్లో సుమారు ₹ 9,900 కోట్లు కనిపించడంతో ఓ వ్యక్తి నివ్వెరపోయాడు. ఉత్తరప్రదేశ్‌లోని బదోహీ జిల్లాలో ఈ ఘటన వెలుగు చూసింది. భానుప్రకాశ్ అనే వ్యక్తికి స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడాలో కిసాన్ క్రెడిట్ కార్డు లోన్ అకౌంట్ ఉంది. అయితే.. బ్యాంకు దృష్టిలో ఈ అకౌంట్ ఎన్‌పీఏగా (నిరర్థక ఆస్తి) మారింది. ఈ క్రమంలో తలెత్తిన సాఫ్ట్‌వేర్ లోపం కారణంగా అతడి అకౌంట్లో ఒక్కసారిగా రూ. 99,99,94,95,999.99 దర్శనమిచ్చాయి. దీంతో, షాకైన భాను ప్రకాశ్ బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే బ్యాంకు దిద్దుబాటు చర్యలు చేపట్టింది.

### సాఫ్ట్‌వేర్ లోపం కారణంగానే..

"సాఫ్ట్‌వేర్ లోపం కారణంగా అకౌంట్‌లో అంత మొత్తం కనిపించిందని భాను ప్రకాశ్‌కు మేము వివరించాము. పొరపాటు సరిదిద్దేందుకు చర్యలు తీసుకున్నాము. అకౌంట్ దుర్వినియోగం కాకుండా ముందుజాగ్రత్త చర్యగా దాన్ని హోల్డ్‌లో పెట్టాము" అని బ్యాంక్ మేనేజర్ రోహిత్ గౌతమ్ తెలిపారు.

### దిద్దుబాటు చర్యలు తీసుకున్నాం..


"ఎన్‌పీఏలకు సంబంధించిన అకౌంట్లపై కొన్ని పరిమితులుంటాయి. చాలా సందర్భాల్లో ఈ అకౌంట్లతో మరిన్ని ఇబ్బందులు రాకుండా ఫ్రీజ్ చేస్తాము. భాన్ ప్రకాశ్ తన అకౌంట్ చెక్ చేసినప్పుడు అది ఎన్‌పీఏ ఆంక్షల కారణంగా నెగెటివ్‌లో కనిపించింది. పరిస్థితిని అతడికి వివరించి దిద్దుబాటు చర్యలు తీసుకున్నాము" అని బ్యాంక్ మేనేజర్ తెలిపారు.

# ఏపీలో సిట్ దూకుడు

- దర్యాప్తు ముమ్మరం
- సీసీ పుటేజీల సేకరణ
- ఎఫ్ఐఆర్ నమోదు పరిశీలన
- రేపు ఈసీకి సిట్ నివేదిక




**విజయవాడ** ఏపీలో ఎన్నికల తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపైప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ ఘటనలపై సిట్ చీఫ్ వినీత్ బ్రిజిలాల్ సోమవారం ఈసీకి నివేదిక ఇవ్వనున్నారు.కాగా, ఏపీలో ఎన్నికల తర్వాత చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలపై దర్యాప్తు కోసం 13 మంది అధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాగా, పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో చోటు. చేసుకున్న హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. ఇప్పటికే హింస జరిగిన ప్రాంతాల్లో సిట్ బృందం పని ప్రారంభించింది.మాచర్ల, గురజాల, నరసరావుపేట, తాడిపత్రి, చంద్రగిరి నియోజకవర్గాల్లో చోటు చేసుకున్న ఘటనలపై సిట్ బృందం ప్రధానంగా దృష్టిసారించింది. కాగా, హింసాత్మక ఘటన తర్వాత అనుమానితుల్లో కొందరు అజ్ఞాతంలోకి, మరికొందరు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. మరోవైపు.. అల్లర్లు జరిగిన ' ప్రాంతాల్లో నమోదైన ఎఫ్ఎఆర్ లను పరిశీలించి అవసరమైన చోట అదనపు ఎఫ్ఐఆర్లను సిట్ నమోదు చేయనుంది. అయితే, కొందరు పోలీసులు ఇప్పటికే ఎఫ్ఎఆర్ లో పలు సెక్షన్లు మార్చే ప్రయత్నం కూడా చేస్తున్నట్టు సిట్ గుర్తించింది. ఇక, హింసాత్మక ఘటనలకు సంబంధించి సీసీ కెమెరాలు సహా అన్ని ఆధారాలను సిట్ బృందం పరిశీలిస్తోంది.



# భారీ ఉల్క!

## ఆకాశం నుంచి దూసుకొచ్చింది

యూరప్‌లోని స్పెయిన్, పోర్చుగల్ గగనతలంపై అరుదైన దృశ్యం కనిపించింది. చీకటిని చీల్చుకుంటూ ఆకాశంలో భారీ నీలి రంగు కాంతి తరంగం దూసుకెళ్లింది. దాని కాంతి తీవ్రత రాత్రిని కాస్తా ఒక్క క్షణంపాటు పగలులా మార్చేసింది. ఈ దృశ్యాన్ని చూసిన ప్రజలంతా అవాక్కయ్యారు. వెంటనే ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో అదికాస్తా వైరల్ గా మారింది.

### భారీ ఉల్క అయుంటదని అనుమానం..

అది ఒక భారీ ఉల్క అయ్యుంటుందని నెటిజన్లు అనుమానం వ్యక్తం చేశారు. కొన్ని వందల కిలోమీటర్ల దూరంపాటు కాంతి రేఖ కనిపించినట్లు స్థానికులు చెప్పారు. అయితే ఆ వెలుగు రేఖ ఉల్కాపాతమా కాదా? అది ఎక్కడ నుంచి వచ్చింది, ఎక్కడ పడింది అనే విషయాలపై అంతరిక్ష సంస్థలు అధికారికంగా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. అది భారీ ఉల్కేనని.. క్యాస్ట్రో డైరో అనే ప్రాంతంలో పడిందనే ప్రచారం జరుగుతోంది.


# జూన్ 3న లా సెట్, పీజీఎల్ సెట్ పరీక్షలు

**హైదరాబాద్,**

తెలంగాణలో లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 పరీక్షలను జూన్ 3న నిర్వహిస్తున్నట్లు సెట్ కన్వీనర్ విజయలక్ష్మి తెలిపారు. రూ. 2,000 ఆలస్య రుసుంతో మే 20వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తుల్లో ఏవైనా తప్పులు దొర్లితే మే 20 నుంచి 25వ తేదీ వరకు సరిచేసుకోవడానికి ఎడిట్ ఆప్షన్ అందుబాటులో ఉంచనున్నట్లు- వెల్లడించారు. జూన్ 3వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కన్వీనర్ తెలిపారు.

### లాసెట్, పీజీఎల్‌సెట్ 2024 పరీక్షల షెడ్యూల్..

మూడేళ్ల లా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే లాసెట్ పరీక్ష ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు జరుగుతుంది. అలాగే మధ్యాహ్నం 12.30 నుంచి 2 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 4 నుంచి 5.30 గంటల వరకు అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ లా డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు టీఎస్ పీజీఎల్‌సెట్ 2024 పరీక్ష నిర్వహిస్తారు.




### జేఈఈ అడ్వాన్స్‌డ్ అడ్మిట్ కార్డులు విడుదల.. ఈ నెల 26న పరీక్ష

జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పరీక్షకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదలయ్యాయి. అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి అడ్మిట్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని అధికారులు తెలిపారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ 2024 పరీక్ష మే 26వ తేదీన నిర్వహించనున్నారు. ఉదయం సెషన్‌లో పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం సెషన్‌లో పేపర్-2 పరీక్ష.. ఇలా మొత్తం రెండు సెషన్లలో పరీక్ష జరగనుంది. ఈ పరీక్షలో ర్యాంకులు పొందిన వారికి దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీ-లు, ఇతర ప్రఖ్యాత సంస్థల్లో నిర్వహించే కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు లభిస్తాయి.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించండి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు బొట్టు గణపతి (గణేష్)



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

గత ప్రభుత్వఅరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచడమే కాక, నిత్యం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా మారిన జర్నలిస్టు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు బొట్టు గణపతి (గణేష్) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి సారథ్యంలో బచ్చన్నపేట మండలం నుండి తీన్మార్ మల్లన్నకు మెజార్టీ అందిస్తామని అన్నారు. వరంగల్-ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రశ్నించే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్న విజయంకై నియోజకవర్గం లోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఓబిసి జిల్లా వైస్ చైర్మన్ చెరుకురి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బోడపట్ల ఐలయ్య బొట్టు అనిల్, క్రాంతి, నాని, అల్లాదుర్గం దుర్గేష్,పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ శిల్పకళవేధిక పేరిణి నృత్య ప్రద్రర్శనలో ప్రతిభ చూపిన బాలిక



మన సాక్షి గొంతుక ప్రతినిధి, బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండలం బండనాగరం గ్రామానికి చెందిన ఇజ్జగిరి రమేష్, మంజుల దంపతుల కూతురు ఇజ్జగిరి దీక్షిత ( 14) బచ్చన్నపేట మండల కేంద్రంలో గల శ్రీ రామకృష్ణ విద్యాలయంలో 8వ తరగతి చదువుతోంది, చదువు లో బాగా రాణించే దీక్షితకు నృత్యం అంటే ఇష్టం ఆ ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు తనని జనగామలో గల పేరిణి నృత్య గురువు సంతోష్ దగ్గర శిక్షణ పొంది పాఠశాల వేడుకలలో చాలాసార్లు నృత్యాన్ని ప్రదర్శించిన దీక్షిత శనివారం ఉప్పల్ లో గల శిల్ప కళా వేదికలో శ్రీ చంద్రకళ నిలయం వారి సారథ్యంలో ఏర్పాటు చేసిన నృత్యాంజలి అనే ప్రదర్శనలో పాల్గొని తన నృత్య ప్రతిభా ప్రదర్శన చేసి అందరి మన్ననలు పొంది, బహుమతి గెలుచుకోవడం జరిగింది.ఈ నాటి తల్లి దండ్రులు పిల్లలను కేవలం చదువులకే కాకుండా, వారికి ఇష్టమైన కలల పట్ల కూడా సానుకూలంగా స్పందించి ప్రోత్సాహం అందిస్తే అందులో కూడా ప్రతిభ కనబరిచి మంచి పేరు సంపాదిస్తారని దీక్షిత లాంటి బాలికలు నిరూపిస్తున్నారు.దీక్షిత తన తల్లిదండ్రులకు, గురువుకు ప్రత్యేక, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ధన్యవాదములు తెలిపారు.

## ఈటెల రాజేందర్‌ను కలిసిన నరేష్ కుమార్

మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటమాజీ మంత్రి,మేడ్చల్ మల్కాజిగిరి లోక్ సభ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ని కలిసిన వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్.

ఈటెల ఆహ్వానం మేరకు వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా మేడ్చల్ మల్కాజిగిరి స్థానం నుంచి గెలువబోతున్నారని ఆకాంక్షిస్తూ ముందుగానే శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందివ్వడం జరిగింది.అనంతరం కలిసి భోజనం చేస్తూ పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా నా పార్లమెంట్ స్థానంలో ఓటరు అవగాహన సదస్సులు,ఓటు నమోదు కార్యక్రమాలు చేపట్టి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎంతగానో కృషి చేశారని అభినందించారు,గతంలో కరోనా సమయంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు నాతోకలిసి అనేక సేవాకార్యక్రమాలు చేశారని గుర్తుచేశారు.భవిష్యత్తులో కూడా మిరుచేసే కార్యక్రమాలకి నా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

# సుందరయ్య జీవితం ఆదర్శనీయం

### సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట లోని సిపిఎం కార్యాలయంలో పీడిత ప్రజల ప్రియతమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిసందర్భంగాసుందరయ్య చిత్రపటానికిసిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూదక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్రభాగాన నిలిచారని అన్నారు, భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన వాటాగా వచ్చిన వందలాది ఎకరాల వ్యవసాయ భూమిని పేద ప్రజలకు మంచి ఇచ్చిన ఘనత సుందరయ్యకే దక్కిందని అలాగే శాసనసభ్యులు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిడారంబరముగా జీవితాన్ని గడిపారని అన్నారు, సాదాసీదాగా జీవితాన్ని గడిపిన సుందరయ్య ఎంతో ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని సమగ్ర భూపంపిణి పై నీటిపారుదల రంగంపై అనేక పుస్తకాలు రాశారని నేటికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు, తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ప్రజలను దొరలకు



వ్యతిరేకంగా పోరాడినటువంటి అటువంటి గొప్ప నాయకుడనిదొరల నుండి రజాకారుల దోపిడి నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేశారని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్ రెడ్డి, తాడూరు వెంకటమ్మ, పొన్నల రాజవ్వ, రాములు, రాజు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.





## శంషాబాద్, హుడా కాలనీ నూతన కమిటీ ఎన్నిక

### అసోసియేషన్ అధ్యక్షులు గా కుమ్మరి బాలరాజ్.ఉప అధ్యక్షులు గా సయ్యద్ ఏకగ్రీవ ఎన్నిక

రాజేంద్ర నగర్ /మే 19(మన సాక్షి గొంతుక ,)

శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని హుడా కాలనీ లో,సలహాదారులు,తీగల శివకుమార్ ముదిరాజ్, బునేటి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమిటీ సమావేశం,అసోసియేషన్ అధ్యక్షులుగా కుమ్మరి బాలరాజ్. ఉప అధ్యక్షులు గా సయ్యద్ బాబా ,జనరల్ సెక్రటరీ మీసేవ భాస్కర్ ,తీగల సాయి కుమార్ ముదిరాజ్‌జైంట్ సెక్రటరీ ,ఎండి సలీం జైంట్ సెక్రటేటీ, పోతుల శ్రీనివాస్ కార్యదర్శి జి శివరాజ్, ఎం డీ జానీ, గుర్రప్ప, అశోక్ యాదవ్ ముఖ్య అద్యక్షులు బండగొండ సత్యనారాయ ణ ,బునేటి రాజు గౌడ్ ,బొక్కా రాములు, జి వెంకటేష్ యాదవ్, ఎస్ భాస్కర్ రెడ్డి, చిర్ల సత్యనారాయణ, జి రవి కుమార్, బి. వెంకట్ పెద్దముక్కలరాజు, పోలే యాదయ్య. కాలనీవాసులు పాల్గొన్నారు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మన సాక్షి గొంతుక/న్యూస్ పాపన్నపేట

మండల కేంద్రం పాపన్నపేటలోని మంజీరా ఫంక్షన్ హాల్ లో 2004 -2005 సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.19 ఏళ్ల తరువాత ఒక చోట చేరుకొని..ఆనాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు.పాఠాలు బోదించిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా..పూర్వ ప్రధానోపాధ్యాయులు మోహన్ రాజ్ మాట్లాడారు. తల్లిదండ్రులను గౌరవించాలని,చదువుతో సమాజంలో మార్పు తీసుకురావచ్చని అన్నారు.విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా..పూర్వ ప్రధానోపాధ్యాయులు ఆకుల బాలయ్య,ఉపాధ్యాయులు జ్ఞానోబా,రాజశేఖర్,మాధవ రెడ్డి,పద్మ శ్రీ,విద్యార్థిని విద్యార్థులు,వెంకట కరుణాకర్ రెడ్డి,నిజామోద్దీన్.శ్రీరాం దుర్గయ్య,విక్రమ్ రాజ్,సురేందర్ సింగ్,భాస్కర్ చారీ,ఖాజా పాషా,వెంకటేశం,ప్రవీణ్,తులసి,గీతా, శిల్పారేఖ,సుప్రియ, మంజుల తదితరులు ఉన్నారు.











## పర్మిషన్ లకు మించి కడుతున్న అంతస్తులు...

పోచారం 18 మే (మన సాక్షి గొంతుక)

మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలో అక్రమ కట్టడాలకు కొదవ లేకుండా పోయింది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి, అధికారుల అవినీతికి నిదర్శనంగా మారింది. పోచారంలో, అక్రమ నిర్మాణాలు చేయాలంటే అతిసులువైపోయింది. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ముడుపులు ఇచ్చామా! అక్రమ నిర్మాణాలు చేసుకున్నామా! అన్నట్టు మారింది పరిస్థితి. అక్రమ నిర్మాణాల పై ఫిర్యాదులు చేసిన, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం, నోటీసులు జారీ చేశామంటూ మౌనం వహిస్తున్నారు. ఏమైనా ప్రశ్నిస్తే ప్రజా ప్రతినిధులు పేరు చెబుతున్నారు. అవినీతికి, అక్రమాలకు మద్దతుగా నిలుస్తున్నారు ప్రజా ప్రతినిధులు, అధికారులు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచి, నియమ నిబంధనలు పాటించి, ప్రజలకు నేర్పించవలసిన ప్రజా ప్రతినిధులు, అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచి. మున్సిపల్ లకు రావలసిన ఆదాయాన్ని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి గండి కొడుతుంటే, పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడు. ఇలా అధికారం దుర్వినియోగం చేయడంలో పోచారం అధికారులు, ప్రజా ప్రతినిధులు ముందున్నారన్న ఆరోపణలు వెల్లువిరుస్తున్నాయి. మొత్తంలో ప్రజా ప్రతినిధుల అండతోనే, ఇంత భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, స్థానికులు మండిపడుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపవలసిన ప్రజా ప్రతినిధులు, వారికి అండగా నిలిచి ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి, అవినీతి అక్రమాలను ప్రోత్సహించకుండా ఉండాలని, ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా జోనల్ కమిషనర్ స్పందించి దీనిపై కఠినమైన తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు...

## సొసైటీ ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ




మనసాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోనిరైతు చైతన్య వేదిక బండనాగారం సొసైటీ ద్వారా గ్రామీణ మహిళలకు 45 రోజుల కుట్టు మిషన్ శిక్షణ ముగిసిన సందర్భంగా శిక్షణ పొందిన వారికి సొసైటీ తరపున సర్టిఫికెట్ అందించారు అనంతరం సొసైటీ సభ్యులు మాట్లాడుతూ, గ్రామీణ మహిళలను ప్రోత్సహించేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చల్లా సత్యలక్ష్మి, ఉపాధ్యక్షులు బత్తిని సతీష్ కుమార్, కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, మహిళలు రూబిక శ్రీజ, అపర్ణ పూజ, తేజ మామిండ్ల, లక్ష్మి జెస్సికా తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలన్నీ సమానమే..

## – తిమ్మాపూర్ లో గౌతమ బుద్ధ జయంతి ఉత్సవాలు.
## – జడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ.







మన సాక్షి గొంతుక /కొత్తూరు ప్రతినిధి:-

కుల మతాలన్నీ సమానమే అని చాటిచెప్పిన గొప్ప మానవతావాది సంఘసంస్కర్త గౌతమ బుద్ధ అని జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ అన్నారు. బౌద్ధ జయంతి సందర్భంగా ఆదివారం తిమ్మాపూర్ లో గల గౌతమ బుద్ధ ఆలయంలో డాక్టర్ బాలు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడుతూ... గౌతమ బుద్ధ ఆచారాలు ఆలోచనలు నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బౌద్ధ ధర్మాన్ని పాటిస్తూ మన పిల్లలని కూడా బుద్ధుడు చూపించిన సన్మార్గంలో నడిపించాలని సూచించారు. తమ చిన్న పిల్లలకు చదివే ముఖ్యం కాకూడదని ఆటపాటలతో పాటు అను న్నిత్యం ధ్యానం చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మనిషి యొక్క మానవత్వం లోనే భగవంతుడు ఉన్నాడని సాటి వ్యక్తి ఆపదలో ఉన్నప్పుడు ఆదుకున్నప్పుడే భగవంతుడితో సమానంగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బాతుక దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,బిజెపి నాయకులు అందే బాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా చెరువులో మట్టి తవ్వకాలు...

## – అనుమతులు లేకుండా రాత్రి తవ్వకాలు




మన సాక్షి గొంతుక ఓదెల :

ఓదెల మండలంలో ప్రకృతి వనరుల విధ్వంసం యదేచ్ఛగా కొనసాగుతోంది. ఒకవైపు మానేరులో ఇసుక, మరొకవైపు చెరువులలో మట్టి అక్రమార్కులకు వరంగా మారింది. మండలంలోని అనేక గ్రామాలలోని చెరువుల నుండి జెసిబి యంత్రాలను ఉపయోగించి అక్రమార్కులు మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తున్నారు.గత పది రోజులుగా మండలంలోని కొమిర గ్రామంలో గల కొత్తచెరువు నుండి ఇష్టా రాజ్యంగా చెరువులో మట్టిని తవ్వి రాత్రి వేళలో తరలిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చెరువులో అత్యధిక లోతులో జెసిబి యంత్రాలతో తవ్వుతూ మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఇష్టారాజ్యంగా జెసిబి యంత్రాలతో త్రవ్వకాల కారణంగా చెరువులో అనేక చోట్ల 10 నుండి 15 ఫీట్ల లోతులో గోతులు ఏర్పడుతున్నాయి. వర్షాకాలంలో ఈ గోతులలో నీరు నిండి భవిష్యత్తులో ఇవి ప్రజల పాలిట ప్రమాదాలుగా మారనున్నాయి.చెరువులో ఏర్పడ్డ ఇలాంటి గోతుల వల్లనే గత సంవత్సరం జీలకుంట గ్రామంలో ఒక నిండు ప్రాణం బలయింది. ఒక రైతు తన ఎడ్ల బండి తో సహా చెరువులో ఏర్పడిన గోతిలో మునిగి మరణించారు. ప్రస్తుతం విచ్చలవిడిగా చెరువులో కొనసాగుతున్న అక్రమ తవ్వకాలు భవిష్యత్తులో రైతుల పాలిట యమపాషాలుగా మారనున్నాయి.

### ప్రభుత్వ ఆదాయానికి గండి

చెరువులో పూడిక పేరుకపోతే, ఆ మేరకు మాత్రమే త్రవ్వకాలు జరిపి అవసరమైన వారికి ప్రభుత్వం సీనరేజి చార్జీలు కట్టించుకుని మట్టిని సరఫరా చేయాల్సి ఉండగా, ఇలాంటి నిబంధనలు ఏమీ పాటించకుండానే అక్రమార్కులు రాత్రిపూట యదేచ్ఛగా ఇష్టానుసారంగా త్రవ్వకాలు జరిపి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. సీనరేజి చార్జీలలో స్థానిక గ్రామ పంచాయతీలు తమకు రావలసిన వాటా కోల్పోతున్నాయి.ఇట్టి విషయమై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేదని స్థానికులు వాపోతున్నారు. అక్రమార్కులు అందజేసే ముడుపుల కారణంగానే ఎవరిపైనా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని చెబుతున్నారు. అక్రమార్కులు అందజేసే ముడుపులలో ఎవరి వాటా ఎంత అని వారు చర్చించు కుంటున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇప్పటికైనా మామూళ్ల మత్తు వదిలి రైతుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరుతున్నారు. కళ్ళ ఎదుట లక్షలాది రూపాయల విలువ చేసే ప్రకృతి సంపద, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తరలించుకు పోతుంటే, అధికారుల అలసత్వం వెనుక గల మతలబు ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఎస్సారెస్పీ, రెవెన్యూ అధికారుల పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో మరిన్ని భూ పోరాటాలు

## –పైళ్ళ ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు

మన సాక్షి గొంతుక మే 19(చెన్నూర్)

చెన్నురు సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతి కార్యక్రమం చెన్నూరు తాపీ మేస్త్రి భవనంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ సుందరయ్య గారు 1985 మే 19వ తేదీన తుదిశ్వాస విడిచారు.ఆయన జీవించిన కాలమంతా సమాజానికి మార్గదర్శకంగా నిలిచారు. నాటి కాలంలో రాజకీయాల్లో ఒక కొత్త మార్గాన్ని చూపారు. రాజకీయ నాయకుడంటే ఎలా ఉండాలో ఒక నమూనాగా నిలిచారు. భారత దేశంలో దోపిడీ, అసమానతలు లేని సమ సమాజాన్ని నిర్మించాలని కలలు కన్నారు. అందుకోసం తన యావజ్జీవితాన్ని అంకితం చేశారని ఆశయ్య కొనియాడారు. భుమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం వీరు తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటని ముందు ఉండి నడిపించి 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి పదివేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు నిర్మించిన యెందుడు కామ్రేడ్ సుందరయ్య అని ఆశయ్య తెలిపారు. నేటికీ ఇంటి జాగలు లేనిపేదలు మరియు



దును కోవడానికి సాగు భూమి లేనటువంటి దళిత, ఆదివాసి, బలహీనవర్గాల ప్రజలకు ప్రభుత్వం భూ పంపిణీ చేయాలని అందుకోసం సుందరయ్య స్ఫూర్తితో మరిన్ని భూ ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి పద్మ, చెన్నురు ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు నగేష్ ఉమారాణి సమ్మక్క రాజేశ్వరి చంద్రన్న మారన్న రమాదేవి రేణుక తదితరులు పాల్గొన్నారు.




# నృత్య ప్రదర్శనలో ప్రతిభ చాటిన దళిత బిడ్డలు

మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండలం, పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ ,కృష్ణవేణి, కూతురు గిద్దెల జోత్స్న, రాజపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన మేడి ఆనంద్ శైలజ కూతురు మేడి అక్షయ దళిత బిడ్డలు పేరిణి నృత్య ప్రదర్శనలో ప్రతిభ చాటారు. చిన్నప్పటి నుండే నృత్యం అంటే ఇష్టం ఆ ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు మాస్టర్లు సంతోష్ కుమార్ ప్రకాష్ ల వద్ద శిక్షణను అందించారు. వారు చదువుతున్న పాఠశాల వేడుకలలో చాలాసార్లునృత్యాన్ని ,ప్రదర్శించారు తిరుపతి శిరిడి పలు దేవస్థానం వద్ద నృత్య ప్రతిభ చాటారు. శనివారం రోజున ఉప్పల్ లో గల శిల్ప కళా వేదికలో శ్రీ చంద్రకళ నిలయం వారి సారథ్యంలో ఏర్పాటు చేసిన నృత్యాంజలి అనే ప్రదర్శనలో పాల్గొని తన నృత్య ప్రతిభా ప్రదర్శన చేసి అందరి మన్ననలు పొంది, బహుమతి గెలుచుకోవడం జరిగింది.ఈ నాటి తల్లి దండ్రులు పిల్లలను కేవలం చదువులకే కాకుండా, వారికి ఇష్టమైన కలల పట్ల కూడా సానుకూలంగా స్పందించి ప్రోత్సాహం అందిస్తే అందులో కూడా ప్రతిభ కనబరిచి మంచి పేరు సాధించవచ్చని బాలికలు నిరూపిస్తున్నారు. తల్లిదండ్రులకు, గురువుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# పుట్టు వల్లెల కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



మన సాక్షి గొంతుక/న్యూస్ పాపన్నపేట

పాపన్నపేట మండలం గాంధర్ పల్లి లోని ఎస్సార్ గార్డెన్ నందు నారాయణ సుశీల గార్ల కుమార్తెల పుట్టువల్లెలు కార్యక్రమంలో హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ గారు ఈ కార్యక్రమంలో పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవిందు నాయక్ మెదక్ జిల్లా కిసాన్ అధ్యక్షులు పబ్బతీ ప్రభాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తూర్పు కాపు సమస్యలు వెంటనే పరిష్కరించాలి



మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి

తెలంగాణ తూర్పు కాపు హక్కుల పరిరక్షణ సమితి విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ గవర్నమెంట్ కి విజ్ఞప్తి చేస్తూ తూర్పు కాపు సంఘం సభ్యులు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది తూర్పు కాపు సమస్యలు తెలంగాణలో తీసేసిన 26 కులాలని వెంటనే చేర్చాలి అదేవిధంగా ఓ బి సి క్యాస్ట్ రిజర్వేషన్ అసెంబ్లీలో తీర్మానం చేసి వెంటనే ఎమ్మార్వో ఆఫీస్ గెస్ట్ రూపంగా చేర్చాలని సంఘ సభ్యులు కోరడం జరుగుతుంది మరి ముఖ్యంగా తెలంగాణలో శ్రీకాకుళం జిల్లా వాసులు అధిక సంఖ్యలో ఉండడం ఉన్నారు కాబట్టి సంఘ సభ్యులకి ఒక కమిటీ హాల్ ని కేటాయించి వలసిందిగా తూర్పు కాపు సంఘ సభ్యులు డిమాండ్ చేయడం జరుగుతుంది తెలంగాణ గవర్నమెంట్ వెంటనే స్పందించి తూర్పు కాపు సంఘానికి వెంటనే ఓ బి సి కులాల రిజర్వేషన్ చేయాలని తూర్పు కాపు సంఘ సభ్యులు కోరుతున్నాము








లోక్‌సభ ఎన్నికలు-2024లో బీజేపీ గెలుపుపై ప్రధాని మోదీ మరోసారి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అని అందరికీ తెలుసునని, వరుసగా మూడోసారి అధికారంలోకి వస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని, దాని గురించి తానేమీ చెప్పన వసరం లేదన్నారు. బీజేపీ వైపే మొగ్గు ఉందని పేర్కొన్నారు. ఓ మీడియా చానల్‌కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.

# బీజేపీదే పైచేయి

- ఈ విషయం అందరికీ తెలుసు
- 100 రోజుల ప్రణాళికలు రెడీ చేస్తున్నాం
- మంత్రులకు ఆ బాధ్యతలు అప్పగిస్తా
- ఓ మీడియా చానల్‌తో ప్రధాని మోదీ ఇంటర్వ్యూ

**100 రోజుల ప్రణాళికలు.. మంత్రులకే బాధ్యతలు**

''ఇలాంటి పెద్ద దేశంలో ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నారో తెలుసా? వ్యక్తులు, వారి అనుభవం ఇలా అన్నింటినీ దేశం గమనిస్తుంది. పార్టీ వ్యక్తి చెప్పినా, ప్రకటించకపోయినా ఓటర్లు వారిని అంచనా వేస్తారు. మా కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి 100 రోజులకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రులకు బాధ్యత అప్పగించాను'' అని మోదీ అన్నారు. కాగా ఈ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. అత్యధికంగా 80 లోక్‌సభ స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ 2014లో 71, 2019లో 62 స్థానాలను గెలుచుకుంది.

**యూపీలో 17 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ..**

ఈసారి ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీ చేస్తోంది. పొత్తులో భాగంగా సమాజ్ వాదీ పార్టీ 63 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దించింది. కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్నారు. ఏడు దశల లోక్‌సభ ఎన్నిక పోలింగ్‌లో 4 దశలు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడు దశలు మాత్రమే మిగిలివున్నాయి. జూన్ 1న తుది దశ ఓటింగ్ జరగనుండగా.. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది.

దేశ ప్రజల భవిష్యత్తు అయిన రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఇండియా కూటమి పనిచేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ పోల్ ర్యాలీలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. బీజేపీ తెచ్చిన అగ్నివీర్ పథకాన్ని తాము అధికారంలోకి వచ్చాక చెత్త బుట్టలో వేస్తామని, జీఎస్టీని సరళీకరిస్తామని అన్నారు. బడా వ్యాపారవేత్తలకు బదులు చిరు వ్యాపారులకు అండగా నిలుస్తాం అన్నారు.

ఆ పథకాన్ని రద్దు చేస్తాం

# చెత్త బుట్టలోకి అగ్నివీర్

- నిరుద్యోగులకు తొలి ఉద్యోగం
- ఇది వారికి ఓ హక్కుగా కల్పిస్తాం
- పేద మహిళలకు నెల నెలా రూ.8 వేలు
- జీఎస్టీని సరళీకరిస్తాం
- చిరు వ్యాపారులను ఆదుకుంటాం
- అంబానీ-అదానీకి మోదీ అండగా ఉన్నారు
- వారికి కోట్లు ఖర్చు కట్టబెట్టారని విమర్శలు
- మేము పేదలకు అండగా ఉండాలనుకుంటున్నాం
- ఢిల్లీ ర్యాలీలో రాహుల్ గాంధీ ఉద్వేగ ప్రసంగం

**నిరుద్యోగులకు జాబ్ గ్యారెంటీ..**

''రాజ్యాంగాన్ని రక్షించేందుకు మా కార్యకర్తలు అందరూ ఏకమయ్యారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని బీజేపీ, ప్రధాని మోదీ అంటున్నారు. కాబట్టి, దాన్ని రక్షించడం మా మాధ్యత'' అని రాహుల్ అన్నారు. గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లతో కూడిన లిస్టును తయారు చేస్తున్నట్టు చెప్పారు. వారికి తొలి ఉద్యోగం హక్కుగా కల్పిస్తామని, ఏటా రూ.1 లక్ష పారితోషికం ఉంటుందని పేర్కొన్నారు. బీజేపీ వాళ్లు 5 కిలోల రేషన్ ఇస్తే తాము 10 కిలోల రేషన్ ఇస్తామని రాహుల్ పేర్కొన్నారు.

**ఒక్కో మహిళలకు ఏటా లక్ష రూపాయలిస్తాం..**

పేదలతో కూడిన జాబితా కూడా తయారు చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. ఈ కుటుంబాల నుంచి ఒక మహిళను ఎంపిక చేసి ఏటా రూ. లక్ష వారి అకౌంట్లో జమ చేస్తామని అన్నారు. నెలకు రూ.8 వేల చొప్పున వాళ్ల అకౌంట్లలో టకటకా పడిపోతాయని చెప్పారు. తాను ఏ పదాలు వాడితే మోదీ కూడా తన ప్రసంగాల్లో అదే పదాలు వాడుతున్నారని అన్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో చెబితే అదే మోదీ నోట తాను పలికిస్తానని సెటైర్ వేశారు.

**అదానీ, అంబానీతో మోదీకి రిలేషన్ ఎంటని అడుగుతా..**

కాంగ్రెస్‌కు అంబానీ, అదానీ నుంచి డబ్బులు అందుతున్నాయని ఆరోపిస్తున్న మోదీ ఈ విషయంలో దర్యాప్తునకు ఎందుకు ఆదేశించరని రాహుల్ ప్రశ్నించారు. ప్రధానితో డిబేట్ జరిగితే తాను అంబానీఅదానీతో ఆయన సంబంధం ఏంటో ప్రశ్నిస్తానని అన్నారు. ప్రధానితో చర్చకు తాను ఎప్పుడైనా రెడీ అన్నారు. కానీ, మోదీ మాత్రం కేవలం ఓ పది మంది జర్నలిస్టులకు దాదాపు 35 ఇంటర్వ్యూలు ఇచ్చి సరిపెట్టారని పేర్కొన్నారు. అంబానీ అదానీ లాంటి వ్యాపారవేత్తలకు రూ.16 లక్షల కోట్లు కట్టబెట్టిన మోదీ చిరు వ్యాపారులకు మాత్రం రిక్త హస్తాలు చూపించారని విమర్శించారు. ఇతర పార్టీల నేతలు అనేక మంది అరెస్టు అవుతున్నారని, రాజ్యాంగాన్ని రక్షించడమే తమ తక్షణ కర్తవ్యమని రాహుల్ గాంధీ చెప్పారు.

---

## బంగాళాఖాతంలో

# అల్పపీడనం

- ఏపీ, తెలంగాణలో భారీ వర్షా లు
- నాలుగు రోజుల్లో వాయుగుండంగా మారే చాన్స్
- రాయలసీమ జిల్లాలకు హెచ్చరిక
- పలు జిల్లాల్లో పిడుగులు పడే అవకాశం
- అలర్ట్‌గా ఉండాలన్న వాతావరణ శాఖ

ఏపీ, తెలంగాణలో వాతావరణం చల్లబడుతోంది. మండు వేసవి వర్షాకాలాన్ని తలపిస్తోంది. అక్కడక్కడా చిరుజల్లులు కురుస్తున్నాయి. అలాగే మరో ఐదు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లోనూ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఇక.. నైరుతి బంగాళాఖాతంలో మే 22 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ, ఏపీలోని కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేశారు.

**నాలుగు రోజుల్లో వాయుగుండంగా మారే చాన్స్..**

మే 24వ తేదీ నాటికి అల్పపీడనం కాస్తా.. వాయుగుండంగా మారనుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. అల్పపీడన ద్రోణి ఛత్తీస్‌గఢ్ నుంచి దక్షిణ అంతర్గత కర్నాటక వరకు విస్తరించిందని వాతావరణ శాఖ తెలిపింది.

అలాగే ఐఎండీ నివేదిక ప్రకారం.. దక్షిణ తమిళనాడుతో సహా పరిసర ప్రాంతాల్లో ఆవర్తనం కొనసాగుతోంది. దీంతో తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది.

**ఈ జిల్లాల్లో పిడుగులు, భారీ వర్షా లు**

19వ తేదీ చిత్తూరు, తిరుపతి, వైఎస్ఆర్, సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో పాటు మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. అలాగే ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అంచనాల ప్రకారం అనకాపల్లి, కాకినాడ, శ్రీకాకుళం, కృష్ణా, నెల్లూరు, అల్లూరి, మన్యం, ఉభయగోదావరి, కోనసీమ, ఏలూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురము జిల్లాల్లో పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.



# మళ్లీ కరోనా

సింగపూర్‌లో భయం భయం



- మే 5 - 11 మధ్య 25,900 కొత్త కేసులు నమోదు
- గణనీయంగాపెరిగిన కేసులు
- మరో నాలుగు వారాల్లో ఇంకా పెరగొచ్చు
- జాగ్రత్తగా ఉండాలన్న ఆరోగ్య శాఖ మంత్రి
- బెడ్స్ అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు
- బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని సూచన

సింగపూర్‌లో మరో కరోనా ఉపద్రవం మొదలైంది. మే 5 నుంచి 11 తేదీల మధ్య కొత్తగా 25,900 కేసులు వెలుగులోకి వచ్చాయని అక్కడి ఆరోగ్య శాఖ మంత్రి ఓంగ్ యే కుంగ్ తెలిపారు. ప్రజలు మాస్కులు ధరించాలని సూచించారు. మనం మరో కొవిడ్ వేవ్ ప్రారంభంలో ఉన్నాం. కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. వచ్చే రెండు నుంచి నాలుగు వారాల్లో కేసుల సంఖ్య గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది అని ఓంగ్ పేర్కొన్నారు.

**ఆస్పత్రులకు క్యూ కడుతున్న జనం**

ప్రభుత్వ లెక్కల ప్రకారం.. కొవిడ్ కారణంగా రోజూ ఆసుపత్రి పాలవుతున్న వారి సగటు సంఖ్య 250కి పెరిగింది. అంతకు మునుపు వారంలో ఇది 181గా ఉంది. ఐసీయూల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య రెండు నుంచి మూడుకు పెరిగింది. మరోవైపు, అవసరమైన సందర్భాల్లో హాస్పిటల్స్‌లో బెడ్లు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అవకాశం ఉన్న సందర్భాల్లో ఆపరేషన్లను వాయిదా వేస్తున్నారు. మొబైల్ ఇన్‌పేషెంట్ కేర్ ద్వారా అనేక మందికి ఇళ్లల్లోనే చికిత్స అందిస్తున్నారు. కొవిడ్ బారిన పడే అవకాశం అధికంగా ఉన్న వృద్ధులు, ఇతరులు, అదనపు కొవిడ్ టీకా తీసుకోవాలని సింగపూర్ మంత్రి సూచించారు.

**అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం..**

గతంలో 12 నెలల్లో టీకా తీసుకోకపోతే మరో డోసు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం కేసుల సంఖ్య రెట్టింపైతే పేషెంట్ల సంఖ్య 500 లకు చేరుకుంటుందని ఆయన అన్నారు. ఈ పరిస్థితి తట్టుకునే సామర్థ్యం సింగపూర్ వ్యవస్థలకు ఉందని చెప్పారు. అయితే, ఆ తరువాత కేసుల సంఖ్య మళ్లీ రెట్టింపైతే మాత్రం ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడి విపరీతంగా పెరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుతానికి తాము ఎటువంటి సామాజిక ఆంక్షలు విధించలేదని తెలిపారు. గత్యంతరం లేకపోతేనే ఆంక్షలు విధిస్తామని పేర్కొన్నారు.

**కరోనా ఎండమిక్‌గా మారింది.. వేవ్స్ తప్పదు**

రవాణా, సమాచార కేంద్రంగా ఉన్న సింగపూర్‌లో అన్ని దేశాల కంటే ముందుగా కరోనా వేవ్ మొదలయ్యిందని మంత్రి తెలిపారు. దేశంలో కరోనా ఎండమిక్‌గా మారడంతో ఏటా ఒకటో రెండో వేవ్స్ రావడం తప్పదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జేఎన్.1, దాని ఉపజాతులైన కేపీ.1, కేపీ.2లు ప్రబలంగా ఉన్నాయి. సింగపూర్‌లో కేపీ.1, కేపీ.2 వేరియంట్ల కారణంగానే అధికశాతం కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ వేరియంట్లు వేగంగా వ్యాపించడంతో పాటు వ్యాధి తీవ్రత కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని సింగపూర్ ఆరోగ్య శాఖ పేర్కొంది. కేపీ.2 వేరియంట్ వ్యాప్తిని నిశితంగా పరిశీలిస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవలే పేర్కొంది.





శోభితా దూళిపాళ... పుట్టింది తెలుగు గడ్డపైనే అయినా ముందుగా బాలీవుడ్ ద్వారానే సినీ రంగంలో అడుగు పెట్టింది.క్యూట్ గా కనిపించే ఈ హాట్ బ్యూటీ 2016లో రామన్ రాఘవ్ అనే హిందీ సినిమాలో నటించి మెప్పించింది. 2018లో గూఢచారి సినిమాతో తెలుగు ప్రేక్షకులనూ అలరించింది. ఆ తర్వాత అడవి శేష్ హీరోగా నటించిన మేజర్ సినిమాతో విపరీతమైన క్రేజ్ సంపాధించు కుంది.తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, మలయాళ, తమిళ చిత్రాల్లో నటించే ఈ హాట్ బ్యూటీ.. సోషల్ మీడియా ద్వారా అభిమానులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది.తన ప్రొఫెషనల్ లైఫ్‌తో పాటు పర్సనల్ లైఫ్‌కు సంబంధించిన అప్ డేట్లను అందిస్తుంటుంది.అయితే తాజాగా ఆమె ఇన్ స్టా వేదికగా.. గోల్డ్ కలర్ డ్రెస్ వేసుకుని వయ్యారాలు ఒలకబోసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి.గోల్డ్ కలర్ డ్రెస్‌లో.. శోభిత మరింతగా మెరిసిపోతుంది.. ముఖ్యంగా విపరీ తమైన గ్లామర్ షో చేస్తోంది.ఈ మోడ్రన్ డ్రెస్ పైకి సింపుల్ ఇయర్ రింగ్స్ వేసుకొని ఎల్లోరా శిల్పంలా మెలికలు తిరిగింది. నడుము అందాలతో ఫొటోలకు ఫోజులు ఇచ్చింది. అమ్మడి మ్యాకప్, యాక్సరసీస్ ప్రతీది ఆమెలో బ్యూటీని అంతకంతకు రెట్టింపు చేసింది. శోభిత డ్రెస్ డిజైన్, బ్యూటీకి అంతా ఫిదా అవుతున్నారు. శోభితా అందాలు చూస్తే ఎల్లోర శిల్పం చూసినట్లే అనిపిస్తోంది. ఈ డ్రెస్‌లో యమా హాట్‌గా కనిపిస్తున్న శోభితపై మీరు కూడా ఓ లుక్ వేయండి...

## గోల్డ్ డ్రెస్‌లో వయ్యారాలు




డీ సెంట్ జంప్ సూట్‌లో

## సింపుల్ ఫోజ్

## రీ ఎంట్రీకి రెడీ

సమంత.. వరుస సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఇక సినిమాలకు దూరంగా ఉన్నా.. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటోంది సమంత. ఎప్పటికప్పుడు పిక్స్ పోస్ట్ చేస్తుంటోంది. ఒక్కోసారి గ్లామర్ గేట్లు ఎత్తేసి అందాలు ఆరబోస్తుంటోంది. అదిరి పోయే ఔట్ ఫిట్లలో ఫోటోస్ దిగి పంచుకుంటోంది. తన ఫాలోవర్స్ ను డైలీ పలకరిస్తూ ఉంటోంది. కొన్ని సార్లు హెల్త్ కు సంబంధించిన విషయాలు కూడా షేర్ చేస్తుంటోంది. సామ్ క్రేజీ పిక్స్ డైలీ ట్రెండింగ్ లోనే ఉంటుంటాయి. అయితే సమంత.. తాజాగా ఇంట్రెస్టింగ్ పిక్స్ అండ్ వీడియోస్ షేర్ చేసింది. ఫస్ట్ పిక్ లో సామ్.. డీసెంట్ జంప్ సూట్ లో సింపుల్ గా పోజు ఇచ్చింది. మరో ఫోటోలో వైట్ టీ షర్ట్, జీన్ ప్యాంట్ తో అట్రాక్ట్ చేస్తోంది. తన పెట్స్ పిక్స్ కూడా షేర్ చేసింది. ఓ పెట్ ను ఆడిస్తూ ముద్దు పెడుతున్న వీడియో పోస్ట్ చేసింది. కారు అండ్ ఫ్లైట్ లో ట్రావెల్ చేస్తున్న గ్లింప్స్ కూడా పంచుకుంది. ప్రస్తుతం సామ్ పిక్స్, వీడియోస్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక త్వరలోనే సమంత.. సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ తో సందడి చేయనుంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.



## పిచ్చి ఎక్కడం ఖాయం..

ఉత్తరాది బుల్లితెర ప్రేక్షకులకు నాగిని సీరియల్ ద్వారా సుపరి చితురాలు అయిన ముద్దుగుమ్మ మౌనీ రాయ్. సుదీర్ఘ కాలంగా హిందీ ప్రేక్షకులను అలరిస్తున్న మౌనీ రాయ్ ఇటీవల బ్రహ్మాస్త్ర సినిమాలో లేడీ విలన్ గా నటించి సర్ ప్రైజ్ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో అలరించింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా ఏళ్లు అవుతున్నా కూడా అందాల ఆరబోత విషయంలో మౌనీ రాయ్ ఏమాత్రం తగ్గలేదు. పై పెచ్చు ఈ మధ్య కాలంలో ఈమె సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు కుర్రకారుకు కూడా పిచ్చెక్కించే విధంగా ఉన్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి బ్లాక్ డ్రెస్ లో అందాల నడుము నాభి ని చూపిస్తూ క్లీ వేజ్ షో తో పిచ్చెక్కించే విధంగా ఉన్న ఈమె అందంకు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే. అసలు ఈమె అందుకు హీరోయిన్ స్థాయి ఆఫర్లు రావాలి అంటూ కొందరు కామెంట్స్ చేస్తే ఈమె అందంను సద్వినియోగం చేసుకోవడంలో మేకర్స్ విఫలం అంటూ మరి కొందరు అంటున్నారు. మొత్తానికి తాజా ఫోటోలు చూసి పిచ్చెక్కి పోతుంది అంటూ కుర్రకారు తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న మౌనీ రాయ్ ముందు ముందు మరింతగా వెండి తెర మరియు ఓటీటీ స్క్రీన్ పై రెచ్చి పోవడం ఖాయం అని కూడా టాక్ వినిపిస్తుంది.



## తడి అందాలు

హాట్ బ్యూటీ రుహానీ శర్మ టెంప్టింగ్ ఎలివేషన్లు నెట్టింట ఏ రేంజ్ లో వైరల్ అవుతాయో చెప్పాల్సిన పనిలేదు. అమ్మడిలో అందం..అభినయమే కాదు..నాలో మరో హాట్ కోణం కూడా ఉందని ఎప్పుడూ ప్రూవ్ చేస్తుంటుంది. కాంపిటీషన్ లో నెట్టుకురావాలంటే? ఈ మాత్రం లేకపోతే ఎలా అంటూ ఎన్నోసార్లు కవ్వించే పిక్స్ తో నెట్టింట రచ్చ చేసింది. అందులోనూ ఈ మధ్య తెలుగు సినిమాలు ఎక్కువగా చేయడంతో మరింత అటెన్షన్ తో కనిపిస్తుంది. డిజైనర్ దుస్తుల్లోనే కాదు సంప్రదాయ చీరకట్టులోనూ రంజు రంజుగా ఆకర్షిస్తుంది. తాజాగా అమ్మడు ఈసారి మరో అడుగు ముందుకేసి ఏకంగా తడిపొడి అందాలతో చిచ్చర పిడుగులా చెలరేగింది. అమ్మడిలో వేడిని మరోసారి ఆవిష్కరించింది. లూజు బనియన్ లో ఘాటు అందాలు వెదజల్లింది. క్లోజప్ షాట్ లో రుహానీ హాట్ ట్రీట్ కి పడిపోవాల్సిందే. బ్లాక్ వైంట్ లో షేర్ చేసిన పిక్ ఇప్పుడు నెట్టిట వైరల్ గా మారింది. రుహానీ ఘాటు అందాలకు కుర్రాళ్లంతా ఫిదా అవుతున్నారు.



## శ్వేత సుందరి

కేన్స్ లో వైట్ కలర్ డిజైనర్ దుస్తుల్లో కియారాని చూడటానికి రెండు కళ్లవు చాలవు అన్నంత అందంగా ప్రొజెక్ట్ అయింది. తెలుపు రంగు స్లీవ్ లెస్ ఎంతో ఫ్లజెంట్ గా కార్పెట్ పై వాక్ చేసింది. అమ్మడు ముస్తాబైన విధానం ప్రతీది కియారాని ఎంతో అద్భుతంగా హైలైట్ చేసాయి. ముఖ్యంగా కియారా చెవులకు ధరించిన డిజైనర్ చెవులీలు మాత్రం మరింత హైలైట్ అనాలి. డ్రెస్ ని మ్యాచ్ చేస్తూ వైట్ కలర్ యాక్సరసీస్ మరింత బ్యూటీని యాడ్ చేసాయి. ! ఆ ఈవెంట్ కి సంబంధించిన ఫోటోలు కొన్ని లాంగ్ షార్ట్ లో క్లోజ్ లో నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమా నులంతా కియారా అందానికి మంత్ర ముగ్దులవుతున్నారు. ఓట్ పర్ కియారా అంటూ భారతీయులంతా ఆమెని సపోర్ట్ చేస్తున్నారు. మోడ్రన్ గాళ్ ల్ గా కియారాకి మంచి గుర్తింపు ఉంది. ఇన్ స్టాలో అమ్మడు ఎలాంటి డిజైనర్ దుస్తుల్లో అలరిస్తుందో చెప్పాల్సిన పనిలేదు.